మువ్వన్నెల రెపరెపలు

- నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా గణతంత్ర వేడుకలు
- జాతీయ జెండాను ఆవిష్కరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు

నియోజకవర్గవ్యాప్తంగా శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘాల నాయకులు తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే స్కూళ్లలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. -రాజేంద్రనగర్ జోన్ బృందం


హైదర్‌గూడ ఫ్లెజంట్ పార్కులో జెండావిష్కరణలో పాల్గొన్న డీసీ రవికుమార్, కార్పొరేటర్ సంగీత గౌరీ శంకర్, కాలనీవాసులు


మణికొండ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఫల్గుణ్‌కుమార్..


బేగంగార్డెన్ ఇండియా వద్ద జెండావిష్కరణలో మాజీ ఎంపీ అజారుద్దీన్


నార్సింగిలో జెండాను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్‌యాదవ్


బండ్లగూడ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో జెండాను ఎగరవేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్, కమిషనర్ శరత్‌చంద్ర తదితరులు



కాటేదాన్ బీజేపీ కార్యాలయంలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

తెలంగాణ పోలీస్ అకాడమీలో..

బండ్లగూడ: తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ నర్మద ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీస్ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేడుకల్లో పాల్గొనడం గౌరవంగా ఉందని ఈ అవకాశం కల్పించిన అకాడమీ డైరెక్టర్ అభిలాష్‌బిస్టకు కృతజ్ఞతలు తెలిపారు. వేడుకల్లో డిప్యూటీ డైరెక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు మెడల్ పొందిన సందర్భంగా అధికారులు శుభాకాంక్షలు చెప్పారు. ట్రైనీ సబ్ ఇన్‌స్పెక్టర్ కవాతును డిడి శ్రీరామమూర్తి పర్యవేక్షించారు. అనంతరం స్కూల్ పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడ్మిన్ ఓఎస్డీ రాఘవరావు, ఎడిలు గంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకట్రావ్, రమణ, భూపాల్, శ్రీనివాస్, శ్రీదేవి, డిఎస్‌పిలు రాంబాబు, సంతోషకుమార్, ఆదూరి శ్రీనివాసారావు, అమృతారెడ్డి, కృష్ణ ప్రసాద్, దేవరెడ్డి, భాస్కర్, నరహరి, మజీద్, కృష్ణ, శ్రీధరరాజు, జగదీశ్వర్, జి.శ్రీనివాస్, రాజేశ్వరరావు, డాక్టర్ రమాదేవి, ఏవో శ్రీనివాస్, ఆర్‌ఐలు, పోలీసు అధికారులు, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.


పోలీస్ అకాడమీలో గౌరవ వందనం స్వీకరిస్తున్న అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ నర్మద


గగన్ పహాడ్ భారతీయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..


అశోకా లివియానా టవర్స్‌లో జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న అధ్యక్షుడు రవీకాంత్‌రెడ్డి


నార్సింగిలో విద్యుత్ శాఖ డివిజన్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న డీఈఈ శివశంకర్


నార్సింగి మున్సిపాలిటీ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న కమిషనర్ సురేందర్‌రెడ్డి


నార్సింగి మార్కెట్ కమిటీ వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న వైస్ చైర్మన్ ప్రవీణ్‌యాదవ్


ఎయిర్‌పోర్టులో జెండాను ఆవిష్కరిస్తున్న సీఈఓ ప్రదీప్ ఫణికర్


మైలార్‌దేవ్‌పల్లి జీహెచ్ ఎంసీ ప్లేగ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న స్థానికులు


బాబుల్‌రెడ్డినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జెండా ఆవిష్కరిస్తున్న పాఠశాల ఇన్‌చార్జి జంగయ్య


6వ డివిజన్‌లో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న నాయకులు


నానక్‌రామ్‌గూడలోని శంకర ఐ హాస్పిటల్‌లో వేడుకల్లో మేజర్ జనరల్ డా.ఆలపాటి వెంకట కృష్ణమోహన్, డా.జీవీ ప్రభాకర్ తదితరులు..


కొండా లక్ష్మణ్ ఉద్యానవన విశ్వవిద్యాలయంలో పాల్గొన్న విద్యార్థులు, సిబ్బంది


న్యూ దుర్గానగర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కాలనీ సభ్యులు


7వ డివిజన్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్ తదితరులు


అత్తాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ పులి యాదగిరి, ఎస్సైలు లింగం నాగరాజు, నిమ్మల వెంకన్న, కృష్ణ


అత్తాపూర్ శ్రీ మేధా జూనియర్ కళాశాలలో డైరెక్టర్, ప్రిన్సిపాల్ అయ్యనబాబు, ఉపాధ్యాయులు


రెయిన్‌బో పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్ అయేషా ఫాతిమా, విద్యార్థులు


రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ కార్యాలయంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ ఈశ్వర్ ప్రసాద్


షెల్టర్ ఫర్ అర్బన్ హోమ్‌లెస్‌లో జెండావిష్కరణలో...


ఫ్లెజంట్ పార్కు కాలనీలో..


రాజేంద్రనగర్‌లో జెండావిష్కరణలో...


ఉప్పర్‌పల్లిలో...


శివరాంపల్లి సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో...


బన్సీలాల్‌నగర్ చౌరస్తాలో జెండావిష్కరణలో


బుద్వేల్‌లో జెండావిష్కరణలో పాల్గొన్న కోరని శ్యామ్


జెండావిష్కరణలో పాల్గొన్న హైకోర్టు జడ్జి ఎం.లక్ష్మణ్


శివ అంజనేయ దేవాలయం వద్ద జెండావిష్కరణలో


శాస్త్రిపురంలో జెండావిష్కరణలో..

బహుమతుల ప్రదానం

రాజేంద్రనగర్: గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాజేంద్రనగర్ కోర్టులో శుక్రవారం స్పోర్ట్స్ నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు జూనియర్ సివిల్ జడ్జి అంకిత్ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి, బార్ జనరల్ సెక్రటరీ రామకృష్ణ, బార్ స్పోర్ట్స్ కన్వీనర్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.


విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి అంకిత్

ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చర్యలు


డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పుష్ప

బండ్లగూడ: ప్రజలకు ఇబ్బందుల్లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ పుష్పా శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. లక్ష్మీనగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, ఎర్రకుంట కట్ట వరకు చేపడుతున్న డ్రైనేజీ పనులను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రూ. 60 లక్షలతో పైపులైన్ ద్వారా రఘురామనగర్ నుంచి లక్ష్మీనగర్, భాగ్యనగర్ మీదుగా డ్రైనేజీలు అనుసంధానం చేస్తామన్నారు. అపార్ట్‌మెంట్స్, బిల్డింగులు పెరగడంతో పాత డ్రైనేజీ సిస్టం కెపాసిటీ చాలా తక్కువ ఉందని, వాటిని తొలగించి నూతన పైపులైన్ వ్యవస్థను వేయిస్తున్నామన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తు సకాలంలో పనులు పూర్తయ్యేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీవాసులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చేయూత

శంషాబాద్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చేయూతనందిస్తానని కౌన్సిలర్ లావణ్యాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పట్టణంలోని తొండుపల్లి ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం ఒక్కో పాఠశాలకు రూ. 20 వేల చొప్పున మొత్తం రూ. 40 వేలను ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం అందజేశారు. అంతేగాకుండా సుమారు 500 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులతో పాటు పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారు. ప్రైవేట్‌కు దీటుగా ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పెంటయ్య, కొండ దర్శన్, కొండ పరమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ రత్నం, గోవర్ధన్‌గౌడ్, విష్ణు, రాజు, విశ్వనాథం, ముస్తఫా, సుక్క, పాండు, శ్రీధర్, రమేశ్, రాజు పాల్గొన్నారు.


ప్రధానోపాధ్యాయులకు చెక్కులు అందజేస్తున్న కౌన్సిలర్ లావణ్యాశ్రీనివాస్‌గౌడ్

మణికొండలో ఎగ్జిబిషన్ ప్రారంభం


డ్రెస్ మెటీరియల్‌ను కొనుగోలు చేస్తున్న మహిళలు

మణికొండ: దేశవ్యాప్తంగా చేతివృత్తుల వారు తయారు చేసిన బట్టలు, గృహోపకరణ, అలంకరణ వస్తువుల ఆల్‌ఇండియా హ్యాండ్లూమ్స్, హ్యాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్ మణికొండ పైప్‌లైన్ రోడ్డులో, పాత ఆంధ్రాబ్యాంక్ పక్కన సుందర్ గార్డన్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ప్రారంభమయ్యింది. ఇందులో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, డిజైనర్, కాంతా వర్క్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ లెనిన్, కలంకారి, బెంగాల్ కాటన్ చీరలతో పాటు డ్రెస్ మెటీరియల్, డిజైనర్ బ్లౌజులు, ఖాదీ మెటిరియల్, వన్ గ్రాం గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్‌షీట్, కొండపల్లి బొమ్మలు, పర్సులు, గృహోపకరణ వస్తువులను విక్రయిస్తున్నారు. అనేక రాష్ట్రాల్లో చేతి వృత్తి కళాకారులు తయారు చేసిన వస్తువులన్నీ ఒకే చోట మంచి నాణ్యతతో లభిస్తుండడంతో కొనుగోలుదారులు మొదటి రోజు పెద్ద ఎత్తున తరలివచ్చారని నిర్వాహకుడు అక్బర్ అలీ తెలిపారు. ఫిబ్రవరి 18 వరకు ఎగ్జిబిషన్ ఉంటుందని పేర్కొన్నారు.

మెథడిస్ట్ చర్చిలో యూత్ ప్రోగాం


యూత్ రిట్రీట్‌లో పాల్గొన్న యువకులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ బుద్వేల్‌లోని షీట్జ్ మెమోరియల్ మెథడిస్ట్ చర్చి ఆధ్వర్యంలో శుక్రవారం యూత్ రిట్రీట్ కార్యక్రమాన్ని నిర్వహించింది. 30కి పైగా చర్చిల నుంచి దాదాపు 650 మందికి పైగా యువకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ రెవరెండ్ పి.విజయ రావు, పాస్టర్లు రెవరెండ్ ఎం.అశోక్, యూత్ డైరెక్టర్ ఆఫ్ హెచ్‌ఆర్సీ రెవరెండ్ సి.జోయెల్ ఇమాన్యుయేల్, రెవరెండ్ పీటర్ సామ్యూల్, క్రిల్ నేమయ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాపాడుకుందాం



రాజేంద్రనగర్: కార్మిక హక్కులను రాజ్యాంగ స్ఫూర్తితో కాపాడుకుందామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి యాదయ్య అన్నారు. రాజేంద్రనగర్ (బుద్వేల్) జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ డైరీ-2024 ఆవిష్కరణను జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ... కార్మిక చట్టాలను మార్చి లేబర్ కోడ్‌లుగా ప్రధాని మోదీ మార్చడం అంబేద్కర్ రాసిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా మాజీ అధ్యక్షుడు పుస్తకాల నర్సింగ్ రావు, జిల్లా నాయకులు టంగుటూరి నరసింహా రెడ్డి, ఎస్.మల్లేశ్, దత్తు నాయక్, శంకరయ్య, స్వామి, బాబురావు, సత్తయ్య, నిరంజన్ పాల్గొన్నారు.

పాఠశాలకు ఎల్ఈడీ టీవీ విరాళం

శంషాబాద్ రూరల్: మండలంలోని పెద్దగోల్కొండ ప్రభుత్వ పాఠశాలకు స్థానిక ఉపసర్పంచ్ స్వరూపాగౌడ్ శుక్రవారం ఎల్ఈడీ టీవీని విరాళంగా అందజేశారు. విద్యార్థులు బాగా చదివి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. సర్పంచ్ లక్ష్మయ్య, ఎంపీటీసీ యాదగిరి పాల్గొన్నారు.